A1TV NEWS

APTEL 2023/16425

నేటి ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 199 బుధవారం మార్చి 06- 2024 పేజీలు 4. వేల :4 /

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

# షాక్.. జగన్‌కా.? చంద్రబాబు కా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి మార్చి 05:

ఇప్పుడు ఇదే ప్రశ్నకు ఎవరికి మద్దతుగా వాళ్ళు సమాధానం చెప్పుకుంటున్నారు. విచిత్రం ఏమిటంటే వైసీపీ నుండి ఎవరు టీడీపీలోకి వెళ్ళే ఆలోచనలో ఉన్నా, వెళుతున్నా వెంటనే ఎల్లోమీడియా జగన్మోహన్ రెడ్డికి షాక్ అంటు నానా రచ్చ చేస్తోంది.టీడీపీ నుండి వైసీపీలోకి ఎవరైనా వచ్చినా అసలా వార్తను కనబడకుండా ఉద్దేశ్యపూర్వకంగానే వదిలేస్తోంది. అయితే ఇక్కడ అసలైన పాయింట్ ఏమిటంటే వైసీపీ నుండి టీడీపీలోకి వెళుతున్న వారివల్ల నిజంగానే జగన్ కు షాక్ తప్పదా ? అని.

ఇక్కడే వైసీపీ నేతలు చూస్తున్న కోణానికి ఎల్లోమీడియా, చంద్రబాబునాయుడు చెబుతున్న మాటలు, రాతలకు పూర్తి విరుద్ధంగా ఉంది. వైసీపీ నుండి ఎంపీలు మాగుంట శ్రీనివాసులరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయులతో పాటు ఎంఎల్ఏలు వసంత కృష్ణప్రసాద్, కొలుసు పార్థసారథి టీడీపీలో చేరారు. చంద్రబాబు మాట్లాడుతు జగన్ ఇచ్చిన టికెట్లు వద్దని చెప్పి ఎంపీలు టీడీపీలో చేరుతున్నారన్నారు. ఎంఎల్ఏలు కూడా జగన్ కు దణ్ణంపెట్టేసి టికెట్లు వద్దని చెప్పి టీడీపీలోకి వచ్చేస్తున్నారని అన్నారు.

వైసీపీలో జరుగుతున్నదానికి ఎల్లోమీడియాలో వస్తున్నదానికి పూర్తి విరుద్ధమని అందరికీ తెలుసు. పైన చెప్పిన ఎంపీలు, ఎంఎల్ఏలకు టికెట్లు ఇవ్వటానికి జగన్ నిరాకరించారు.




వైసీపీలో టికెట్లు వచ్చే అవకాశంలేదని తేలిపోయిన తర్వాతే వాళ్ళంతా చంద్రబాబుతో మాట్లాడుకుని టీడీపీలో చేరారు. అదే జగన్ గనుక టికెట్లు ఇచ్చుంటే పైన చెప్పిన వాళ్ళెవరు టీడీపీలో చేరుండేవారే కాదు. వీళ్ళకు టికెట్లిచ్చినా గెలిచే అవకాశంలేదని సర్వేల్లో తేలిన తర్వాతే జగన్ వాళ్ళని వద్దనుకున్నారు. జగన్ వద్దనుకున్న వాళ్ళు టీడీపీలో చేరితే అది వైసీపీకి షాక్ ఎలాగవుతుంది.?

జగన్ వద్దనుకున్నవాళ్ళందరు టీడీపీలో చేరి టికెట్లు తీసుకుని గెలిస్తే అప్పుడు షాక్ అని రాసినా అర్థముంది. రాబోయే ఎన్నికల్లో టీడీపీ టికెట్ మీద పోటీచేస్తున్న వాళ్ళలో ఎంతమంది గెలుస్తారో తెలీదు, ఎంతమంది ఓడుతారో తెలీదు. గెలిస్తే జగన్ కు షాక్ లేకపోతే చంద్రబాబునాయుడుకి పెద్ద షాక్. వీళ్ళ ఓటమి చంద్రబాబుకే కాదు పవన్ కల్యాణ్, ఎల్లోమీడియాకు కూడా షాకనే చెప్పాలి. ఎందుకంటే ఇపుడు ఆకాశమేహద్దుగా అంతలా ఓవర్ యాక్షన్ చేస్తున్నందుకు.

# వాలంటీర్లకు శుభవార్త చెప్పిన చంద్రబాబు..!!

ఆంధ్ర ప్రగతి అమరావతి మార్చి 05:

2019 ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వాలంటీర్ వ్యవస్థ తీసుకురావడం జరిగింది. వైయస్ జగన్ పాలనలో వాలంటీర్లు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు.ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వాలంటీర్లు వారధిగా పనిచేస్తున్నారు. ప్రతి నెల మొదటి తారీకు మొదటి తారీకునే పింఛన్ ప్రతి ఇంటికి అందజేస్తున్నారు. రేషన్ కూడా అందిస్తున్నారు. ప్రభుత్వానికి సంబంధించి అనేక కార్యక్రమాల విషయంలో ప్రజలకు సహకరిస్తున్నారు.కరోనాలాంటి సమయంలో వాలంటీర్లు చేసిన కృషి ఎవరు మరువలేనిది.అయితే ఇప్పుడు ఎన్నికలు వస్తున్నా నేపథ్యంలో ఇతర పార్టీల అధికారంలోకి వస్తే వాలంటీర్లు వ్యవస్థ తీసేయడం జరుగుతుందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో చంద్రబాబు సంచలన హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే వాలంటీర్లను తీయం.అంతేకాదు మేము వాలంటీర్లకు తగిన న్యాయం చేస్తామని అన్నారు. వాలంటీర్లు వ్యవస్థ ఉంటుంది.వాళ్లను తీసేయం. వారికి మంచి భవిష్యత్తు ఉంటుంది. ఎన్నికలలో వారు



వైసీపీ కోసం పనిచేయవద్దని కోరుతున్నా.. అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

ఇదే సమయంలో రాయలసీమకు ఎన్ని ప్రాజెక్టులు తీసుకొచ్చారో చెప్పాలని ఓ పార్టీ కార్యక్రమంలో వైసీపీని చంద్రబాబు నిలదీశారు. వచ్చే ఎన్నికలలో జనసేన తెలుగుదేశం కూటమి గెలుపు ఖాయమని స్పష్టం చేశారు. ఇదే సమయంలో రెండు పార్టీలకు చెందిన కార్యకర్తలు పాలునీళ్లు మాదిరిగా కలిసిపోవాలని.. ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలి అని చంద్రబాబు పిలుపునిచ్చారు.



# వైసీపీకి భారీ షాక్..

## - టీడీపీలో చేరిన గుమ్మనూరు జయరాం..!

ఆంధ్ర ప్రగతి మంగళగిరి మార్చి 05:

టీడీపీలో చేరిన గుమ్మనూరు జయరాం, పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చంద్రబాబు,మంగళగిరి జయహో బీసీ సభలో ఆలూరు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం టీడీపీలో చేరారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సమక్షంలో ఆయన తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు.ఆయనకు చంద్రబాబు పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదర స్వాగతం పలికారు. జయరాంతో పాటు ఆయన మద్దతుదారులు కూడా పెద్ద ఎత్తున టీడీపీలో చేరారు. వైసీపీకి ఆలూరు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం రాజీనామా, టీడీపీ అభ్యర్థిగా గుంతకల్లు నుంచి పోటీ చేస్తానని వెల్లడి

ఈ క్రమంలో, గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ... టీడీపీలోకి తిరిగి రావడం చాలా సంతోషం కలిగిస్తోందని అన్నారు. బీసీల సంక్షేమం కోసం పని చేసే పార్టీ టీడీపీ అని స్పష్టం చేశారు చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ రోజు వైసీపీకి, మంత్రి పదవికి జయరాం రాజీనామా చేసిన సంగతి విదితమే.పార్టీ ఫిరాయించిన మంత్రి గుమ్మనూరి జయరాంను రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ బర్తరఫ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన సిఫార్సుకు ఆమోదం తెలిపారు.

# ఈనెల 13న ఏపీ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్..?

ఆంధ్ర ప్రగతి అమరావతి మార్చి 05:




ఏపీ ప్రజలు , రాజకీయ పార్టీల నేతలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ మరో వారం లో విడుదల కాబోతున్నట్లు తెలుస్తుంది.లోక్ సభ తో పాటు వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ తరుణంలో ఈ నెల 13 న ఎన్నికలకు సంబదించిన నోటిఫికేషన్ ను రిలీజ్ చేసే ఆలోచనలో ఉంది.2019లో లోక్సభ ఎన్నికలకు మార్చి 10న షెడ్యూల్ ప్రకటించిన ఈసీ.. ఏప్రిల్ 11 నుంచి మే 19 వరకు ఏడు విడతల్లో పోలింగ్ నిర్వహించింది. మే 23న ఫలితాలు ప్రకటించింది. ఇప్పుడు కూడా అదే తరహాలో షెడ్యూల్ విడుదల చేయబోతున్నట్లు తెలుస్తుంది. దీనిపై మరో రెండు రోజుల్లో అధికారిక ప్రకటన రానుందని అంటున్నారు.ఇక ఇప్పటికే బిజెపి లోక్ సభకు సంబదించిన మొదటి విడత అభ్యర్థుల లిస్ట్ ను ప్రకటించగా..ఏపీలో అధికార - ప్రతిపక్ష పార్టీలు సైతం విడతలవారీగా అభ్యర్థులను ప్రకటిస్తూ వస్తున్నారు. నోటిఫికేషన్ వచ్చాక పూర్తి స్థాయి అభ్యర్థులను ప్రకటించే ఛాన్స్ ఉంది.

# ఇంతకీ పీకే ఆంతర్యం ఇదేనా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి మార్చి05:

రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని గెలిపించటానికి రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్(పీకే)రంగంలోకి దిగారా ? అవుననే అనిపిస్తోంది అందరికీ. ఎందుకంటే తాజాగా పీకే ఇంటర్వ్యూలో మాట్లాడిన మాటలు చూస్తుంటే అలాగే అనిపిస్తోంది.ఒక మీడియా నిర్వహించిన మీటింగులో పీకే మాట్లాడుతు రాబోయే ఎన్నికల్లో వైసీపీ గెలవదని చెప్పారు. వైసీపీ గెలవదని ఆయనకు ఎలాగ తెలుసు అన్నది పెద్ద ప్రశ్న. అసలు అసంబద్ధంగా వైసీపీ గెలవదని పీకే ఎలా చెప్పగలిగారు ? ఎందుకు చెప్పారు ?

పీకే ఏమంటారంటే సంక్షేమపథకాలు అమలుచేసినంత మాత్రాన జనాలు జగన్మోహన్ రెడ్డికి ఓట్లేయరట. జనాలు అభివృద్ధిని చూసే ఓట్లేస్తారని పీకే చెప్పారు. నిజానికి అభివృద్ధిని చూసి ఓట్లేసంత ప్రోగ్రెసివ్ కాదు మన ఓటర్లు. ఊరు అభివృద్ధిని, జిల్లా, రాష్ట్రం అభివృద్ధిని చూసి ఓట్లేసే జనాలు మనదగ్గర ఎక్కువుండరు. ఓటర్లలో మెజారిటి జనాలు తమకేమివచ్చిందనే చూసుకుంటారు. నిజంగానే ప్రజల్లో అభివృద్ధిని చూసి ఓట్లేసేంత చైతన్యమే ఉండుంటే పాలకుల్లో ఇంతమంది అవినీతిపరులుండేవారు కాదు. అసలు ఓట్లేయటానికి పోలింగ్ కేంద్రాలకు ఎంతమంది వస్తున్నారన్నది పెద్ద ప్రశ్న.కాబట్టి జనాలు ఏమిచూసి ఓట్లేస్తారన్నది ఎవరు కచ్చితంగా చెప్పలేరు. జగన్ కు ఓట్లేయరు సరే మరి ఎవరికి వేస్తారు ? చంద్రబాబునాయుడుకు వేస్తారా ? 2014-19 మధ్య చంద్రబాబు చేసిన అభివృద్ధి ఏముంది ? అభివృద్ధీ చేయలేదు, సంక్షేమపథకాలూ అమలుచేయలేదు. అయినా జగన్ను కాదని



చంద్రబాబుకు ఓట్లేసి గెలిపిస్తారని పీకే ఉద్దేశ్యమా ? తన అసంబద్ధమైన వ్యాఖ్యలతో చంద్రబాబు తరపున జనాల మైండ్ సెట్ మార్చటానికి పీకే ప్రయత్నిస్తున్నారనే అనుమానాలు పెరిగిపోతున్నాయి.

జగన్ హయాంలో అభివృద్ధి జరగాల్సినంత జరగలేదన్నది వాస్తవమే. అయితే అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేయటానికి ఖజనాలో ఉన్న నిధులెన్ని అన్నది కూడా చూడాలి. జగన్ అధికారంలోకి వచ్చేటప్పటికి ఖజనాలో ఉన్నది కేవలం 100 అంటే 100 కోట్ల రూపాయలు మాత్రమే. ఈ విషయాన్ని చంద్రబాబు,యనమల రామకృష్ణుడు చాలాసార్లు చెప్పారు. పైగా ఐదేళ్ళల్లో రెండు సంవత్సరాలు కరోనాతోనే సరిపోయింది. అయితే ఉన్న ఆదాయంతో, అప్పులతో వందశాతం సంక్షేమ కార్యక్రమాలనైతే అమలుచేస్తున్నారు. కాబట్టి రేపటి ఎన్నికల్లో జనాలు ఓట్లెవరికి వేస్తారన్నది చూడాలి.

# జయహో బీసీ.. టిడిపి జనసేన నినాదం..



ఆంధ్ర ప్రగతి మంగళగిరి మార్చి 05

బీసీల డీఎన్ఏలోనే తెదేపా ఉంది.వెనకబడిన వర్గాలకు మేం అవకాశాలిస్తే.. జగన్ ద్రోహం చేశారు.

నెలకు రూ.35తో పింఛన్‌లను ప్రారంభించింది ఎన్టీఆర్ దాన్ని రూ.2 వేలు చేసింది.త్వరలో రూ.4 వేలకు పెంచేదీ తెదేపానే

రూ.1.50 లక్షల కోట్లతో ఉపప్రణాళిక అమలు చేస్తాం.

గుంటూరు జిల్లా మంగళగిరిలో జరిగిన'జయహో బీసీ' సభలో చంద్రబాబు మాట్లాడుతూ..

'పింఛన్ కింద నెలకు రూ.35 ఇచ్చే పథకాన్ని ప్రవేశపెట్టిందే ఎన్టీఆర్. దాన్ని రూ.70కు పెంచాం. అనంతరం రూ.200 నుంచి రూ.2వేలు చేసింది తెదేపా ప్రభుత్వమే. తెదేపా-జనసేన అధికారంలోకి వస్తే... పింఛన్‌ను రూ.4 వేలకు పెంచుతాం. 50 ఏళ్లకే బీసీలకు పింఛన్ ఇస్తాం. బీసీ ఉప ప్రణాళిక అమల్లో భాగంగా ఏడాదికి రూ.30 వేల కోట్ల చొప్పున... ఐదేళ్లలో రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తాం' అని తెదేపా అధినేత చంద్రబాబు ప్రకటించారు.



# వివేకానంద రెడ్డిని హత్య చేసిన జగన్‌కు ఓటు అడిగే హక్కు లేదు. !

## -వివేక హత్య కేసు అప్రూవర్ దస్తగిరి సంచలన వ్యాఖ్యలు

ఆంధ్ర ప్రగతి కడప మార్చి 05: మాజీ మంత్రి వైఎస్ వివేకానంద హత్యకేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి మంగళవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయ కుట్రలో భాగంగానే, ఎంపీ టికెట్ కోసం వివేకాను హత్య చేశారని ఆయన ఆరోపించారు.ఈ కేసులో తాను జైలులో ఉండగా దేవిరెడ్డి చైతన్య రెడ్డి తనను ప్రలోభాలకు గురి చేయడం వాస్తవమని స్పష్టం చేశారు. కడపలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

జైలులో జరిగిన విషయాలన్నంటినీ, తనను ప్రలోభపెట్టిన విషయాలను కడప జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తానని వెల్లడించారు. జైలు అధికారుల తీరుపై ఎస్పీ, సీబీఐ ఎస్పీకి లేఖ రాశానని పేర్కొన్నారు. జైలులో సీసీ కెమెరాలు పనిచేసేలా చూసే బాధ్యత అధికారులదేనని, సీసీ ఫుటేజీలను పరిశీలిస్తే ఇది అవగతమవుతుందని అన్నారు. వివేకాను హత్య చేయించిన వాళ్లే తనపై బురద జల్లుతున్నారు ఆరోపించారు.

వివేకా హత్య వెనుక అవినాష్‌రెడ్డి , భాస్కర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి ఉన్నారని, వారి సూచనలతోనే హత్య జరిగిందని తెలిపారు. జైలు అధికారులు ఇబ్బంది పెట్టి నాతో లేఖ రాయించు కున్నారని, సీబీఐ తలుచుకుంటే అన్నీ బయటకు వస్తాయని దస్తగిరి తెలిపారు. జై భీమ్ భారత్ తరఫున పులివెందుల ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని వివరించారు. వివేకాను చంపిన నాకు ఓటు అడిగే హక్కు లేదంటున్నారని, హత్య చేయించిన వ్యక్తి జగన్‌కు ఓటు అడిగే హక్కు ఉందా అని ప్రశ్నించారు.



# నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహించండి.

**-జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు.**

ఆంధ్రప్రగతి నంద్యాల, మార్చి 05:
రానున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సజావుగా, సమర్ధవంతంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు దఫా దఫాలుగా ఇస్తున్న శిక్షణ కార్యక్రమాల్లో సంపూర్ణ అవగాహన పొంది ఎలాంటి విమర్శలకు తావివ్వకుండా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. కె శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వైయస్సార్ సెంటినరీ హాల్లో ఎన్నికల సమర్ధవంత నిర్వహణపై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, అసెంబ్లీ నియోజకవర్గాల మాస్టర్ ట్రైనర్లు, సెక్టోరియల్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని పలు ఆదేశాలు జారీ చేశారు. జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఎ. పద్మజ, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి నంద్యాల ఆత్మకూరు డోన్ ఆర్డీవోలు తదితరులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె శ్రీనివాసులు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం సూచించిన నిబంధనలను ఉల్లంఘించకుండా తు.చ తప్పక అమలుపరుస్తూ రాబోయే ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించేందుకు సంసిద్ధం కావాలన్నారు. ఎన్నికల విధులకు సంబంధించి ఎలాంటి మినహాయింపులు ఉండవని.... అధికారులకు అప్పగించిన పనుల్లో ఏమాత్రం అలక్ష్యం చేసినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన దగ్గరనుంచీ సిబ్బంది అంతా భారత ఎన్నికల సంఘం ఆధీనంలోనే పనిచేస్తారని తెలిపారు. ఎలాంటి రాజకీయ ఒత్తిడిలకు లోను కాకుండా ప్రతి ఒక్కరూ నిష్పక్షపాతంగా ప్రశాంత ఎన్నికల ఓటింగ్ ప్రక్రియపై పూర్తిస్థాయి దృష్టి సారించాలన్నారు. హ్యాండ్ బుక్, మాన్యువల్ లో సూచించిన అంశాలను క్షుణ్ణంగా ఆకలింపు చేసుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.
పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు నిర్వర్తించాల్సిన పనులపై శ్రద్ధ పెట్టడంతో పాటు ప్రధానంగా ఈవీఎం, వివి ప్యాట్స్, బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ ల పనితీరు, మాక్ పోలింగ్, ఓటర్ల జాబితా తదితర పనుల నిర్వహణకు పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా తెలుసుకుని సంసిద్ధులై ఉండాలన్నారు. చెక్ లిస్ట్ ప్రకారం ఇవ్వాల్సిన రిపోర్టులపై అవగాహన పొంది ఉండాలన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన 12 యాప్స్ పై అవగాహన పొంది ఉండాలన్నారు.





ప్రధానంగా సి విజిల్, ఓటర్ హెల్ప్ లైన్, సాక్ష్యం, ఓటర్ టర్న్ అవుట్, నో యువర్ కాండిడేట్, ఓటర్ పోర్టల్ తదితర అంశాలపై క్షుణ్ణంగా తెలుసుకుని ఉండాలన్నారు.
సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల మ్యాపింగ్ చేసి ప్రతిపాదనలు ఉంటే వెంటనే సమర్పించాలని అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నంద్యాలలో 5, డోన్ లో 2, శ్రీశైలం ఒకటి, బనగానపల్లె లో ఒక పోలింగ్ స్టేషన్ల హేతు బద్దీకరణకు ప్రతిపాదనలు ఇస్తే ఎన్నికల కమిషన్ కు నివేదిస్తామని కలెక్టర్ తెలిపారు. సమయం తక్కువగా ఉందని అన్ని పోలింగ్ కేంద్రాలు స్వయంగా తనిఖీ చేసి మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలని అన్ని మండలాల తాసిల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.

# మహిళలపై పెరుగతున్న హత్యలు.

## -నేరాలను అరికట్టడంలో విఫలమైన పోలీసు యంత్రాంగం.

మహిళలపై రోజు రోజుకు హింస పెరుగుతూ హత్యలకు గురవుతున్నా, వాటిని అరికడ్డంలో మాత్రం పోలీసు యంత్రాంగం పూర్తిగా విఫలమైందని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షురాలు ముడియం సునీత అన్నారు. రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి ఆదేశానుసారం నంద్యాల జిల్లా అధ్యక్షురాలు ముడియం సునీత, జిల్లా ప్రధాన కార్యదర్శి కటికె భాను లు అవుకులో నిన్న హత్యకు గురైన మహిళ కుమారి మృతదేహాన్ని మార్చురీకి వెళ్లి చూడడం జరిగింది.కుమారి దగ్గరి బంధువులతో హత్యకు దారితీసిన కారణాలను అడిగి తెలుసుకోవడం జరిగినది. మృతురాలు కుమారి తల్లిదండ్రులు లేని ఒంటరి మహిళ. నిందితుడు భర్త రంగస్వామికి కుమారి రెండవ భార్య అని, కుమారి స్వగ్రామం అనంతపురం జిల్లా యాడికి మండల కేంద్రమని మృతురాలికి ఇద్దరు ఆడపిల్లలు, ఒక కుమారుడు సంతానమని, గత ఆరునెలలుగా భార్య భర్త వేధింపులను తట్టుకోలేక ముగ్గురు పిల్లలను తీసుకొని కుమారి తన స్వగ్రామం అయిన యాడికి లో నివాసం ఉంటుంది. నిన్న అవుకు కు వచ్చి ఎస్సై కలవడానికి స్టేషనుకు వెళ్ళగా ఎస్సై అందుబాటులో లేకపోవడంతో, స్టేషను నుండి పొదుపు ఆఫీసు దగ్గరకు వెళ్లగా ఆమెను వెంబడించిన భర్త కత్తితో విచక్షణారహితంగా హత్య చేయడం జరిగినదని తెలిపారు. ఈ సందర్భంగా ముడియం సునీత మాట్లాడుతూ భార్యాభర్తలు గొడవలతో స్టేషనుకు వస్తే పోలీసులు కౌన్సిలింగ్ ఇవ్వకుండా, కేసులు నమోదు చేయకుండా కాలయాపన చేయడంతో వాటి పరిణామాలు చివరకు హత్యలకు దారి తీస్తున్నాయని ఆమె అన్నారు.పోలీసుస్టేషన్లో ఫ్యామిలీ కౌన్సిలింగ్ కేంద్రాలు లేవని, డి.ఎస్.పి స్థాయి అధికారి పర్యవేక్షణ లేకపోవడంతో బాధిత మహిళలకు న్యాయం జరగక నెలల తరబడి స్టేషన్ ల చుట్టూ



తిరుగుతున్నారని ఆమె అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన నంద్యాల జిల్లా తక్షణమే స్పందించి ప్రతి పోలీసు స్టేషన్లో ఫ్యామిలీ కౌన్సిలింగ్ కేంద్రాలు, మరియు కౌన్సిలింగ్ సభ్యులు ఉండేలా చర్యలు చేపట్టాలని మహిళా ఐక్య వేదిక డిమాండ్ చేస్తుంది.

# నంద్యాలలో వేసవిలో నీటిఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 05:
వేసవికాలన్ని దృష్టిలో ఉంచుకొని నంద్యాల ప్రజలు త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఉండేందుకు మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, కౌన్సిలర్లు, మున్సిపల్ ఇంజనీర్లతో కలిసి ముందస్తు చర్యలను చేపట్టారు. ఈ మేరకు బండిఆత్మకూరు మండలం సంతజూటూరు పికప్ ఆనకట్టను పరిశీలించి త్రాగునీటి అవసరాలకు సంబంధించిన నీటిని నంద్యాలకు తరలించేందుకు చర్యలు చేపట్టారు.
ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్మన్లు, ఇంజనీర్ మాట్లాడుతూ...నంద్యాల ప్రజలకు వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు ముందస్తు చర్యలను చేపట్టాలని ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు



బండిఆత్మకూరు మండలం సంతజూటూరు ఆనకట్టను పరిశీలించడం జరిగిందన్నారు. ఇరిగేషన్ అధికారులు కేసీకి 900 క్యూసెక్ల నీటిని దిగువకు విడుదల చేయడం జరిగిందని, అందులో సంతజూటూరు ప్రాంతంలోకి కుందూకు నీరు రావడంతో ఆ నీటిని నంద్యాల ప్రజల త్రాగునీటి అవసరాలకు తరలించే ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వెలుగోడు రిజర్వాయర్లో నంద్యాల ప్రజల త్రాగునీటి అవసరాలకు నీటి



నిల్వలను చేపట్టడం జరిగిందని, ఈ నీటిని నంద్యాలకు తరలించేందుకు ఎమ్మెల్యే ముందస్తుగా సంబంధిత అధికారులతో చర్చించి ప్రభుత్వ అనుమతులు తీసుకోవడం జరిగిందన్నారు. రానున్న కాలంలో నంద్యాల ప్రజలకు నీటి సమస్య లేకుండా వచ్చే ఆగస్ట్ నెల వరకు నీటి సమస్య తలెత్తదని తెలిపారు. నంద్యాల ప్రజలు త్రాగునీటి సమస్య ఉండదని ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదన్నారు.

# ఓటుతో జగన్‌కి బుద్ధి చెప్పండి.

**-- టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 05:
నంద్యాల టౌన్ 26వ వార్డు శ్యామ్ నగర్ నందు డోర్ టు డోర్ శంఖారావం కిట్లు పంపిణీ చేయడం జరిగిందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలియజేశారు.
ఈ సందర్భంగా 26వ వార్డు టిడిపి ఇంఛార్జి మాజీ కౌన్సిలర్ పల్లె చిన్న వెంకటసుబ్బయ్య , 27వ వార్డు కౌన్సిలర్ జైన బి , మాజీ కౌన్సిలర్ దస్తగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ దేశంలో రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ని నిలిపిన ఘనత ఒక జగన్మోహన్ రెడ్డికే చెందుతుందని రాజధాని లేని రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందన్నారు రాష్ట్రంలో పరిశ్రమలు లేక ఉపాధి లేక నీరు లేక నిధులు లేక రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేసారని కావున ఈ పాలన పోవాలంటే చంద్రబాబు



నాయుడుకి ఓటు వేసి సీఎం చేసుకోవాలని అలాగే నంద్యాలలో ఎన్ఎండి ఫరూక్ కి ఓటేసి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని వారు ప్రజలను కోరారు. ఈ



కార్యక్రమంలో టిడిపి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# 38వ వార్డు వైస్సార్ నగర్ లో 22 మంది లబ్ధిదారులకు ఇళ్లపట్టాలపత్రాల పంపిణీ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 05:
పేదల చిరకాల కోరికను కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఒక ఇంటి పెద్దగా, అన్నగా, బిడ్డగా బాధ్యతను తీసుకొని నిరుపేదలందరికి సొంత ఇంటి స్థలాలన్ని కేటాయించి అలాగే ఆస్థలాలను వారి పేరున రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని 38వ వార్డు ఇంఛార్జ్ టి.వి.రమణ పేర్కొన్నారు. వార్డు పరిధిలో 22 మంది లబ్దిదారులకు ఇళ్లపట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా టి.వి.రమణ మాట్లాడుతూ... జగనన్న ప్రభుత్వంలో పేదలందరికి ఇళ్లు పంపిణీ చేయాలన్న ఒక గొప్ప సదాశయంతో ఇంటి స్థలాలను కేటాయించడమే కాకుండా వారి పేరు మీద ఇంటి స్థలాలను రిజిస్ట్రేషన్ చేయించి సంబంధించిన పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. ఈ విధంగా గతంలో ఏప్రభుత్వం చేయలేదని, తమకు ఇచ్చిన ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలను తమ పేరున రావడం, భవిష్యత్తులో అవసరాలను తీర్చేందుకు ఒక భరోసాగా ఉంటాయని లబ్దిదారులు తెలియజేశారు. దశాబ్దాల కాలం నుండి సొంత ఇంటి స్థలాల కోసం ఎదురు చూశామని నేడు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ సహకారంతో వార్డు కౌన్సిలర్ టి.సావిత్రమ్మ మరియు ఇంఛార్జ్ టి.వి.రమణ కృషితో తమ చిరకాల కల నెరవేరిందని లబ్ధిదారులు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలియజేసారు.

# నంద్యాల నుండి మహానందికి బయలుదేరిన ఉత్సవ మూర్తులు.



ఆంధ్ర ప్రగతి మహానంది మార్చి 05:
కామేశ్వరీ దేవి సమేత మహానందీశ్వరుని ఉత్సవ మూర్తులు నంద్యాల నుండి మహానంది క్షేత్రానికి బయలుదేరాయి. నంద్యాలలో వెలసిన బ్రహ్మనందీశ్వర స్వామి నీ మహానంది క్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు పెళ్లి పెద్దగా ఆహ్వానిస్తూ సోమవారం సాయంత్రం మహానందిశ్వర స్వామి ఉత్సవ మూర్తులు నంద్యాలకు చేరుకున్నాయి. తిరిగి మంగళవారం బ్రహ్మం నందీశ్వర స్వామి తో సహా సాయంత్రం నంద్యాల పట్టణ పురవీధుల గుండా భక్తులకు దర్శనమిస్తూ మహానంది క్షేత్రానికి చేరుకొనున్నాయి. రహదారి వెంట ఉన్న గ్రామాల ప్రజలు ఉత్సవమూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు.

# అహోబిలం బ్రహ్మోత్సవాలకు మార్కెట్ ప్రసాద్‌కు ఆహ్వానం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 05:
అహోబిలం లో 15 తేదీ నుంచి 26 వరకు జరుగు బ్రహ్మోత్సవాలకు గౌరవ పూర్వకమైన ఆహ్వానం అందిందని మార్కెట్ ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ శ్రీ అహోబిలం మఠం పరంపరాధీన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అహోబిలం నందు శ్రీ అహోబిలం మఠం 46వ పీఠాధిపతి శ్రీ శ్రీ రంగనాథ యతీంద్ర మహా దేశికన్ స్వామి గారి ఆధ్వర్యంలో 15- 3-2024 నుండి26-3-2024 వరకు క్షేత్రంలో ఘనంగా జరుపబడుచున్నవి. ఈ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని దేవస్థానం అధికారి మనియార్



సౌమ్య స్వామి గారిచే బ్రహ్మోత్సవాలకు గౌరవపూర్వకమైన ఆహ్వానం అందిందని ఆయన తెలిపారు. అహోబిలం లో జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు భక్తులకు దేవస్థానం ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తునారు. అన్నదానంకు సరిపడు కూరగాయల వితరణ చేస్తున్నట్లు తెలిపారు. గత పదిహేను సంవత్సరాలుగా బ్రహ్మోత్సవాలకు భక్తులకు సరిపడు కూరగాయల సరఫరా చేస్తున్నాని అన్నారు. గత వారంలో శ్రీ కాళహస్తి దేవస్థానం కు 12 టన్నుల కూరగాయలను పంపించానని అలాగే మహానందీశ్వర స్వామి దేవస్థానం కు ప్రతి రోజూ సరిపడు కూరగాయలను వితరణ గా చేస్తున్నట్లు తెలిపారు. అంతా ఆ శివయ్య అనుగ్రహం వల్ల మా కుటుంబ సభ్యుల సహకారంతో నేను ఈ కార్యక్రమాలు చేస్తున్నానని అన్నారు.

# మంగళగిరిలో జయహో బీసీ సభకు హాజరైన నంద్యాల టిడిపి బీసీ నాయకులు.

ఆంధ్ర ప్రగతి మంగళగిరి మార్చి 05:

మంగళగిరిలో జరిగిన రాష్ట్రస్థాయి జయహో బిసి భారీ బహిరంగ సభలో బీసీల పట్ల డిక్లరేషన్ విడుదల చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ , ఉమ్మడి అధ్యక్షతన ఈరోజు ఈ జీవో బీసీ డిక్లరేషన్ విడుదల చేయడం జరిగింది. అందులో దాదాపుగా 10 అంశాలతో డిక్లరేషన్ ప్రకటించారు.

బీసీలకు 50 సంవత్సరాలకే పింఛన్ అమలు చేస్తాం 3000 గా ఉన్న పింఛన్లు 4000 పెంచుతాం. ప్రత్యేక రక్షణ చట్టం జగన్ పాలనలో 300 మంది పైగా బీసీలను క్రూరంగా హత్యకు గురయ్యారు బీసీలపై దౌర్జన్యాలు నుండి రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తాం.బీసీ సప్లై ద్వారా ఐదేళ్లలో లక్ష యాభై వేల కోట్లు ఖర్చు చేస్తాం. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు వైసీపీ ప్రభుత్వం 34 శాతం నుండి 24 శాతానికి తగ్గిస్తే 16,800 రాజకీయంగా లబ్ధి కోల్పోయారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రిజర్వేషన్ 33 శాతం బీసీలకు చట్టసభల్లో 33 రిజర్వేషన్ పర్సెంట్ తీసుకొని వచ్చి బీసీలకు న్యాయం చేస్తాం. చట్టబద్ధ కుల గణన నిర్వహిస్తాం. చంద్రన్న బీమా ఐదు లక్షల నుండి 10 లక్షలకు పునరుదించడం జరిగింది. పెళ్లికానుక లక్ష రూపాయలను ప్రకటించడం జరిగింది. విద్యా పథకాలన్నీ పునరుద్ధరిస్తాం.

బీసీ భవనాలు కమ్యూనిటీ హాల్ నిర్మాణాలను ఏడాదిలో పూర్తి చేస్తాం.

ఈ విధంగా దేశ చరిత్రలోనే ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయని సాహసం మనకు రాబోయే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు బీసీ డిక్లరేషన్ ప్రకటించడం హర్షనీయం మీద విధానం మీద సంపూర్ణంగా అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది, కాబట్టి రాష్ట్రంలో ఉన్నటువంటి 153 కులాలకు సంబంధించిన బీసీ కులాల సామాజిక వర్గాల వారందరూ కచ్చితంగా తెలుగుదేశం పార్టీ వైపున పనిచేసి 2024 సంవత్సరములో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రి గా చేసుకోవాల్సిన ఆవశ్యకత బీసీ వర్గాలపైన ఉంది, కాబట్టి చంద్రబాబు నాయుడు కి మరియొకసారి బీసీల తరఫున పాదాభివందనం తెలియపరుస్తూ, ఈ యొక్క బహిరంగ సభలో నంద్యాల నియోజకవర్గం నుంచి ఉప్పరి సురేష్ కుమార్, బుగ్గ రాముడు, బోయ రామకృష్ణ, వైయస్సార్ నగర్ మరాటి సూరి, టెక్కె శివకాంత్ మరియు బీసీ సహోదరులతో భారీ ఎత్తున తరలివెళ్లి సభలో పాల్గొనడం జరిగింది. నంద్యాల నియోజకవర్గంలో బీసీ లందరూ తెలుగుదేశం పార్టీ వైపున ఉండి బుధవారం నుండి నంద్యాల ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ని గెలిపించుకుంటామని ఆశిస్తూ జయహో బిసి





# జయహో బీసీ..టిడిపి జనసేన నినాదం..

మంగళగిరిలో మంగళవారం నిర్వహించిన 'జయహో బీసీ' సభలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ సంయుక్తంగా బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ... 'బీసీల డీఎన్ఏలోనే తెదేపా ఉంది. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేలా వెనకబడిన వర్గాలకు అవకాశాలు కల్పించాం. తెదేపా-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వారికి మరింత ప్రాధాన్యం ఇస్తాం. బీసీలంటే తమ పల్లకీ మోసే బోయీలని జగన్ అనుకుంటున్నారు. బీసీలు బ్యాక్‌వర్డ్ క్లాస్ కాదు, సమాజానికి వెన్నెముక అని మేం నిరూపిస్తాం' అని స్పష్టంచేశారు. బీసీ డిక్లరేషన్‌ను రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాల్సిన బాధ్యత నేతలు, కార్యకర్తలపై ఉందని, వెనకబడిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు. 'జయహో బీసీ.. అనేది తెదేపా-జనసేన నినాదం.. విధానం కావాలి. సూపర్ 6 కింద ఆరు హామీలిచ్చాం. బీసీ డిక్లరేషన్‌ను అమలు చేస్తాం. అన్ని వర్గాలనూ ఆదుకుంటూ.. సముచిత అభివృద్ధి చెందేలా ప్రణాళికను రూపొందించి చిత్తశుద్ధితో అమలుచేస్తాం. నష్టపోయిన రాష్ట్రాన్ని గాడిలో పెడతాం' అని చంద్రబాబు స్పష్టంచేశారు. '153 బీసీ కులాల్ని 53 సాధికార కమిటీలుగా విభజించి మూడేళ్లుగా 800 సమావేశాల్ని నిర్వహించాం. కుల, ప్రజాసంఘాలతో మాట్లాడాం. పాదయాత్ర సందర్భంగా వివిధ వర్గాల నుంచి వచ్చిన అభిప్రాయాలను లోకేశ్ అందించారు. తెదేపా-జనసేన నాయకులు కూర్చుని బ్రహ్మాండమైన డిక్లరేషన్‌ను తయారు చేశారు' అని ప్రశంసించారు. 'యువగళం, తాడేపల్లిగూడెం, మంగళగిరి సభలతో వైకాపా గిజగిజలాడుతోంది. రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీ అడ్రస్ గల్లంతే' అని ధీమా వ్యక్తంచేశారు.

బీసీల్లోని 153 కులాలకు.. న్యాయం చేసే బాధ్యతను తెదేపా-జనసేన ప్రభుత్వం తీసుకుంటుందని చంద్రబాబు హామీ ఇచ్చారు. ప్రతి కులానికీ నిధులు కేటాయించడంతోపాటు.. వారిని ఆర్థికంగా పైకి తీసుకొస్తామని చెప్పారు. 'రజకులను ఎస్సీల్లో చేర్చేందుకు, వడ్డెరలను ఎస్టీల్లో చేర్చేందుకు కేంద్రంపై ఒత్తిడి పెంచుతాం. మత్స్యకారులకు ఇబ్బందికరంగా మారిన 217 జీవోను రద్దు చేస్తాం' అని వివరించారు. చేనేతలను ఆదుకుంటామని, నూలుపై జీఎస్టీ రద్దు చేస్తామన్నారు. స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ తెస్తామని చెప్పారు. 'వైకాపా పాలనలో చెరువులు, ధోబీఘాట్లపై రజకులకు హక్కులు తీసేశారు. ధోబీఘాట్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును ఎత్తేశారు. యాదవులకు, డెయిరీ పరిశ్రమలకు ఇచ్చే ప్రోత్సాహకాల్ని తొలగించారు. బంజరు భూముల్లో పశువుల్ని మేపడానికి ఉద్దేశించిన జీవోనూ అమలు చేయడం లేదు' అని ధ్వజమెత్తారు. 'వెనకబడిన వర్గాల్లో నాయకత్వ లక్షణాన్ని పెంపొందించింది తెదేపానే. ఆ నాయకత్వంపై గొడ్డలివేటు వేసింది మాత్రం జగన్' అని చంద్రబాబు ధ్వజమెత్తారు. నలుగురు సొంత సామాజిక వర్గీయులతో పెత్తందారీ రాజకీయం చేస్తున్న జగన్.. బీసీ వర్గాలను అణగదొక్కుతున్నారని, వారికి ద్రోహం చేస్తున్నారని దుయ్యబట్టారు. 'జయహో బీసీ సభా వేదికపై ఉన్న నాయకులంతా జగన్ బాధితులే. అచ్చెన్నాయుడు 80 రోజులు జైల్లో ఉన్నారు. ఎక్కడో హత్య జరిగితే ఆ నెపాన్ని కొల్లు రవీంద్రపై నెట్టి జైల్లో పెట్టారు. యనమల రామకృష్ణుడు, కళా వెంకటరావు తదితరులపైనా కేసులు నమోదు చేశారు. చివరకు నేనూ, పవన్‌కల్యాణ్ కూడా బాధితులమే' అని చెప్పారు.

మంగళగిరి నియోజకవర్గంలో టిడ్కో పథకం కింద 20 వేల ఇళ్లను నిర్మిస్తామని, తాడేపల్లి పరిధిలో యూ1 జోన్ ఎత్తేస్తామని, స్వేచ్ఛగా భూములు అమ్ముకునే వెసులుబాటు కల్పిస్తామని తెదేపా అధినేత ప్రకటించారు.

'పల్నాడులో చంద్రయ్య సహా 18 మంది బీసీ నాయకుల్ని చంపారు. ఎమ్మెల్యే అవినీతిపై పోరాడుతున్నారని ప్రొద్దుటూరులో వెంకటసుబ్బయ్యను పొట్టన పెట్టుకున్నారు. అక్కడి ఎమ్మెల్యేల స్థానాల్ని జగన్ మార్చగలరా? గనులు, మద్యం తదితర రూపాల్లో దోచుకుంటున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మార్చగలరా?' అని ధ్వజమెత్తారు.

# నూతన 46 ఇళ్ళ పట్టాలు పంపిణీ చేసిన - యువనేత

## -పాత్రునివలస గ్రామంలో పేదవారి కల ఈరోజు నెరవేరింది - యువనేత

శ్రీకాకుళం , క్యాంప్ కార్యాలయంలో,

పాత్రునివలస గ్రామంలో సుమారు 46 నూతన ఇళ్ళ పట్టాలు పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని ఇల్లు పట్టాలు పంపిణీ చేసిన లియువనేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడు,ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి పేదవారి కళ ఒక సొంత ఇల్లు, ఈనాడు ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్నాం, వారి కళ్ళల్లో ఆనందాన్ని చూస్తున్నాం అదే ఇల్లు కట్టుకోవడానికి సుమారు 1,80,000 ప్రభుత్వం అందజేస్తుంది. సొంతగృహం పేదవారికల ఈనాడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఇల్లు పట్టాలు పంపిణీ కార్యక్రమంలో భాగంగా పాత్రునివలస గ్రామంలో సుమారు 46 పట్టాలి ఈరోజు అందజేస్తున్నం...మొదటి విడతలో 70 ఇళ్ళ పట్టాల పంపిణీ చేసాం, వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో ప్రతి పేదవారి కళా నెరవేరుతుంది.ప్రతి ఒక్క సంక్షేమ కార్యక్రమం అందుతుంది. ప్రతి ఒక్క పథకం మీ గడప వద్దకు వాలంటీర్ వ్యవస్థ ద్వారా సచివాలయం వ్యవస్థ ద్వారా అందుతుంది. ఈనాడు ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగలిగామంటే అది ఒక్క మీ అందరి ఆదరణ ప్రేమ అభిమానాల వల్ల మాత్రమే, ఇలాగే మీ ఆదరణ మీ అభిమానం రాబోతున్న ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి, మరియు నాన్నగారు ధర్మాన ప్రసాద్ రావు గారి కి అండగా ఉండాలని కోరుకుంటున్నాను, అందరూ కూడా



ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తోడుగా ఉండండి. ఈ సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలన్న, పేదల ప్రభుత్వం కొనసాగాలన్న, పేదవాడి కళ్ళల్లో ఆనందం చూడాలన్న, ఇంటి వద్దకే పాలన జరగాలన్న, వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రావాలి. ప్రతిపక్షాల దొంగ హామీలు దొంగ మాటలు చెబుతున్నారు, వాటిని మళ్లీ మీరు నమ్మితే మళ్లీ మీరు మోసపోతారు, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నటువంటి వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి మీరు అండగా ఉంటే ప్రతి ఒక్క పథకం, దళారు వ్యవస్థ లేకుండా, లంచాలు లేకుండా, కులమతాలకు అతీతంగా, మీ వద్దకు నేరుగా మీ గడప వద్దకే వాలంటీర్ వ్యవస్థ ద్వారా చేరుతాయి. ఈ తేడాను మీరు గమనించండి మోసపోకుండా నిజమేదో నమ్మి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగన్మోహన్ రెడ్డి గారికి తోడుగా ఉండాలని మాట్లాడిన యువనేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడు గారు.... ఆయన తో పాటు ఎంపీపీ అంబటి శ్రీనివాస్ రావు, జెడ్పీటీసీ ప్రతినిధి శ్రీధర్, బుడ్డి గణేష్, బాణాల గాంధీ, దాలినాయుడు, కంచు వసంత, యాల్ల శ్రీను, బాన్న శ్రీను, అప్పలరాజు, అప్పాయాదవ, ముకుంద, రాము, శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు





# అనుభవజ్ఞుడైన చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుంది.

## -పరిశ్రమలు నెలకొల్పడంలో ఘోరంగా విఫలమైన వైసీపీ.

## - నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎం డి ఫిరోజ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 05:

నంద్యాల పట్టణం నందు నిర్వహిస్తున్న డోర్ టు డోర్ క్యాంపియన్ లో భాగంగా ఈరోజు ఉదయం నూనపల్లె లోని నివర్తి నగర్ లో పర్యటించినట్లు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలియజేశారు.ఈ సందర్భంగా 29 వ వార్డు టీడీపీ ఇంచార్జ్ మంజుల సుబ్బరాయుడు , మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్ యాదవ్ వారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఇంటింటికి చంద్రబాబు గారు అధికారంలోకి వస్తే అమలు చేస్తామన్న సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తున్నామన్నారు.ప్రజలు ఈ వైసీపీ ప్రభుత్వం వేస్తున్న పన్నుల గురించి చెప్తూ ఆవేదనకు గురవుతున్నారని , అలాగే రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేయకపోవడంతో చదువుకున్న యువత నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని వారికి ఉపాధి కల్పించడంలో వైసీపీ ఘోరంగా విఫలమైందని అన్నారు.టీడీపీ చేపట్టిన ఈ డోర్ టు డోర్ క్యాంపెయిన్ కి విశేష స్పందన రావడంతో ఈ వైసీపీని ప్రజలు ఏ స్థాయిలో వ్యతిరేకిస్తున్నారో అర్థమవుతుందన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నందిపాడు గ్రామంలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు.



ఆంధ్ర ప్రగతి కొలిమిగుండ్ల మార్చి 05:

కొలిమిగుండ్ల మండలం, నందిపాడు గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఇందుకు సంబంధించిన కరపత్రాలను స్థానిక సర్పంచ్ ఆర్.గురివిరెడ్డి మరియు స్థానిక భక్త సమాజంతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతు ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్ చే మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే రోజు భజనలు, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మధన గోపాలా చార్యులు, భజన బృందం సభ్యులు నాగేశ్వర రెడ్డి, రాఘవ రెడ్డి, రామసుబ్బారెడ్డి, నర్సిరెడ్డి, విశ్వనాథం సుధాకర శ్రేష్టి, టీచర్ ప్రసాద్, నాగన్న, కృష్ణయ్య, భాస్కర రెడ్డి, నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాశిపురం గ్రామం లో సర్పంచ్ అధ్వర్యంలో బోర్ శంకుస్థాపన చేసిన వై యస్ఆర్ సి పి జిల్లా కోశాధికారి లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు

కొత్తూరు మండలం గురండి పంచాయతి లో బోర సింహాద్రి నాయుడు విన్నపం మేరకు మండల నిధులు నుండి బోర్ వేసి పంచాయతీలోనీ వస్తున్న వేసవి కాలం లో నీటి యద్దడి తీర్చడానికి మరియు ప్రజల దాహార్తిని తీర్చడానికి లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు కృషి చేసారు. తులసీ వర ప్రసాద్ రావు చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోర సింహాద్రి నాయుడు మాట్లాడుతూ గ్రామానికి బోర్ శాంక్షన్ చేసిన ఎంపీపీ సావిత్రి మరి ముఖ్యంగా లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు గారికి పంచాయతి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో లోతుగెడ్డ భగవాన్ దాస్ నాయుడు, తాత బాబు, ఇందిర రామ్, పడాల వెంకట కృష్ణ,అంబటి మధు, నరసింహులు,కొర్ను రామక్రిష్ణ, , పెద్దిన తిరుపతి రావు, కోర్ను గణపతి, మాలుగు సూర్యనారాయణ యర్లంకి రమణయ్య మొదలగు వారు ఉన్నారు.






# మళ్లీ గెలుస్తా..

## విశాఖ నుంచే ప్రమాణస్వీకారం చేస్తా.. సీఎం జగన్.

ఆంధ్ర ప్రగతి విశాఖపట్నం మార్చి 05:
మంగళవారం విశాఖపట్నంలో జరిగిన 'డెవలప్‌మెంట్ డైలాగ్'లో సీఎం జగన్ ప్రధాన ఆకర్షణగా నిలిచారు, రాబోయే దశాబ్దంలో (10 ఏళ్లలో) విశాఖపట్నంను ప్రపంచంలోని అత్యుత్తమ ప్రగతి కేంద్రాలతో చేయి- చేయి కలిపి తూర్పు తీరంలో మెగాసిటీగా అభివృద్ధి చేసేందుకు సీఎం జగన్ %ఎఱంఱశీఅ ఎఱఝఎష్ట్రు% అనే సమగ్ర ప్రణాళికను ఆవిష్కరించారు. అందులో విశాఖను ఇన్నోవేషన్, ఫైనాన్షియల్, ఫిన్‌టెక్ హబ్‌లుగా అభివర్ణించారు.వైజాగ్ అత్యంత డిమాండ్ ఉన్న పెట్టుబడి గమ్యస్థానంగా గుర్తించి, కనెక్టివిటీ, భౌతిక, సామాజిక మౌలిక సదుపాయాలు, పరిశ్రమల ప్రకృతి దృశ్యం, సుస్థిరత వంటివి పెంపోందించే విధంగా, ప్రపంచంలోని ఉత్తమ నివాసయోగ్యమైన నగరాల్లో విశాఖ ఒకటి. నేడు 'విజన్ విశాఖ' పేరుతో వైజాగ్‌లో ఏర్పాటు చేసిన ఏపీ డెవలప్‌మెంట్ సదస్సులో మంగళవారం సీఎం జగన్ పాల్గొని మాట్లాడారు.

ఉత్పత్తి రంగంలో దేశంలో ఏపీ మెరుగ్గా ఉందని.. అభివృద్ధిలో? విశాఖ నగరం దూసుకెళ్తోందని తెలిపారు. రాయపట్నం, కాకినాడ, మూలపేట, మచిలీపట్నం పోర్టులు ఎంతో కీలకమని అన్నారు. %×ఱూా, చీవీణజ, చీఖీజ, ××జు%తో సహా హైదరాబాద్‌లో పెట్టుబడులు అధికంగా కేంద్రీకృతం కావడం వల్ల, ఆంధ్రప్రదేశ్‌లోని మిగిలిన ప్రాంతాలు ఎక్కువగా వ్యవసాయాధారంగా ఉన్నాయని, మార్పు తీసుకురావడానికి, వైజాగ్ వృద్ధి పై మనం దృష్టి పెట్టాలని, తద్వారా పదేళ్లలో మనం హైదరాబాద్, బెంగళూరుతో పోటీ పడవచ్చని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వ సంస్థలు 90 శాతం హైదరాబాద్‌కే పరిమితం అయ్యాయన్నారు. అద్భుతమైన ప్రగతి సాధించిన హైదరాబాద్‌ను రాష్ట్ర విభజనతో వదులుకోవాల్సి వచ్చిందన్నారు. రాష్ట్ర జీఎస్‌డీపీలో సర్వీస్ సెక్టార్ తెలంగాణలో 62 శాతం ఉండగా, ఆంధ్ర ప్రదేశ్‌లో 40 శాతం మాత్రమే ఉందన్నారు. తలసరి ఆదాయం కూడా తెలంగాణ లో 3.12 లక్షలు ఉంటే ఏపీ లో 2.9 లక్షలు మాత్రమే ఉందన్నారు. సుదూర సముద్ర తీరంలో పోర్టులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. రామాయపట్నం, మచిలీపట్నం, కాకినాడ, మూల పాడు పోర్టులు అత్యంత వేగంతో నిర్మాణం అవుతూ ఉన్నాయన్నారు. బ్లూ ఎకానమీని పెంచే క్రమంలో 10 ఫిషింగ్ హార్బర్‌ల నిర్మాణం జరుగుతోందన్నారు. సర్వీస్ సెక్టార్‌ను విస్తృతం చేయడమే విజన్ విశాఖ లక్ష్యమన్నారు. గ్రీన్ ఫీల్డ్ ఎలక్ట్రానిక్ క్లస్టర్స్ కడప, అనకాపల్లి జిల్లాల్లో ఏర్పాటు అవుతున్నాయన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో నంబర్ 1లో ఉన్నామన్నారు. గత మార్చిలో జరిగిన ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్‌లో 13 లక్షల కోట్ల విలువ చేసే 360 ఎంఓయూలలో 39 శాతం ఎంఓయూలు గ్రౌండ్ అయ్యాయన్నారు. అధికారంలోకి వచ్చాక 4 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించామని సీఎం చెప్పారు. పెద్ద పరిశ్రమలు 3, 4 లక్షల ఉద్యోగాలు అందిస్తే ఎంఎస్‌ఎంఈలు 30 లక్షల ఉద్యోగాలను కల్పిస్తున్నాయన్నారు. 1.5 కోట్ల మహిళలు స్వయం ఉపాధిని సాధించారన్నారు.

ఏపీలో తలసరి ఆదాయం పెరిగిందని, గత పదేళ్లలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్‌న కోల్పోయామని, దాని ప్రభావం ఏపీపై ఎంతో ఉందని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. అయితే వైజాగ్ నగరం అభివృద్ధి చెందుతోందని.. హైదరాబాద్ కంటే మిన్నగా వైజాగ్‌లో అభివృద్ధి జరుగుతోందని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో? వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, దేశంలోనే వ్యవసాయం రంగంలో ఏపీలో 70 శాతం వృద్ధి సాధించామని సీఎం జగన్ పేర్కొన్నారు.

చిన్న, మధ్య తరహా పరిశ్రమలతో 30 లక్షల ఉద్యోగాలు వచ్చాయని.. స్వయం ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయని సీఎం జగన్ తెలిపారు. స్వయం సహాయక బృందాల పెండింగ్ రుణాలను మాఫీ చేశామని చెప్పారు. బెంగళూరు కంటే వైజాగ్‌లో సదుపాయాలు మెరుగ్గా ఉన్నాయని తెలిపారు. కొన్నిమీడియా సంస్థలు ప్రభుత్వంపై బురద జల్లుతున్నాయని అన్నారు. ప్రతిపక్షానికి లబ్ధి కలిగించేలా కథనాలు ఇస్తున్నాయని తెలిపారు. కోర్టు కేసులతో సంక్షేమ పథకాలను ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని, స్వార్థ ప్రయోజనాల కోసం కొంత మంది విశాఖపై విషం కక్కుతున్నారని అన్నారు. భవిష్యత్తు తరాల కోసం



మేం పనిచేస్తున్నామని సీఎం తెలిపారు. నాయకుడి ఆలోచన తప్పుగా ఉంటే విశాఖ అభివృద్ధి చెందదని అన్నారు. స్వార్థ ప్రయోజనాల వల్ల విశాఖ ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని చెప్పారు. విశాఖ ఇంకా చాలా అభివృద్ధి చెందాల్సి ఉందని సీఎం జగన్ అన్నారు.

ఎన్నికల తర్వాత ఏపీ రాజధానిగా విశాఖ ఉంటుందని సీఎం జగన్ అన్నారు. ఎన్నికల్లో గెలిచిన అనంతరం ఇక్కడే సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తానని.. ఎన్నికల తర్వాత విశాఖలోనే ఉంటానని స్పష్టం చేశారు. విశాఖను ఎకనామిక్ గ్రోత్ ఇంజన్‌లా మారుస్తామన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం కోసం లక్ష కోట్లు ఖర్చు పెట్టాలని.. ఈనాటికే లక్ష కోట్లంటే వచ్చే 10–15 సంవత్సరాల్లో అది 10లక్షల కోట్లకు పైనే చేరుతుందని వివరించారు. అదే వైజాగ్‌లో ఇప్పటికే అవసరమైన అన్ని హంగులు ఉన్నాయన్నారు. దేశాన్ని ఆకర్షించే ఐకానిక్ సెక్రటేరియట్ నిర్మిస్తామని సీఎం జగన్ పేర్కొన్నారు.

రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే ప్రతిపక్షం ఈ రాష్ట్రంలో ఉంది ఇది దురదృష్టకరమని ఆవేదన వ్యక్తంచేశారు. విశాఖ నుంచి పరిపాలనను అడ్డుకోవడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎగ్జిక్యూటివ్ కేపిటల్ గా ఉంటే నగరం అభివృద్ధి బహుముఖంగా జరుగుతుందన్నారు. తనకు ఏమీ వ్యక్తిగత ఆలోచనలు, ప్రయోజనాలు లేవని మరోసారి స్పష్టం చేసారు.రాష్ట్ర అభివృద్ధి ఒక్కటే లక్ష్యమన్నారు. బెంగలూరు, చెన్నై తరహాలో అభివృద్ధి చెందే అవకాశం వైజాగ్‌కు ఉందని సీఎం జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

ప్రతి సంక్షేమ పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. డీబీటీ పద్ధతి ద్వారా నేరుగా లబ్ధిదారులకు నగదు అందజేస్తున్నామని అన్నారు. ఏపీలో మహిళల అభివృద్ధికి ప్రభుత్వ కృషి చేస్తోందని చెప్పారు. వ్యవసాయానికి ఏపీలో అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని.. సముద్రతీరంలో పోర్టులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఏపీలో నిరుద్యోగం తగ్గిందని.. ఉపాధి అవకాశాలు పెరిగాయని సీఎం జగన్ పేర్కొన్నారు.

## కెమికల్ డిజాస్టర్ పై మాక్ డ్రిల్ కు సన్నద్ధంగా ఉన్నాం

**-టేబుల్ టాప్ ఎక్సర్సైజ్ లో వెల్లడించిన ఆర్.డి.ఓ సూర్యకళ**

విజయనగరం , మార్చి 05బీ ఈ నెల 7 న మైలాన్ లాబొరేటరీస్ వద్ద నిర్వహించనున్న కెమికల్ డిజాస్టర్ మాక్ డ్రిల్ కోసం సర్వం సిద్ధ చేసినట్లు మాక్ డ్రిల్ నోడల్ అధికారి మరియు ఆర్.డి.ఓ సూర్య కళ తెలిపారు. మాక్ డ్రిల్ పై డైరెక్టర్ అఫ్ ఫాక్టరీస్ వర్మ, స్టేట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ డైరెక్టర్ కూర్మనాద్ వెబెక్ష్ ద్వారా 17 జిల్లాల నోడల్ అధికారులతో మాట్లాడుతూ విధి విధానాల పై పలు సూచనలు చేసారు. జిల్లాల వారీగా మాక్ డ్రిల్ పై చేసిన ఏర్పాట్ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా నుండి ఆర్.డి.ఓ మాట్లాడుతూ ఈ నెల 7 న మైలాన్ లాబొరేటరీస్ వద్ద అమ్మోనియా గ్యాస్ లీకేజ్ పై చోడమ్మ అగ్రహారం గ్రామం వద్ద మాక్ డ్రిల్ చేయనున్నామని, అక్కడి ప్రజలకు అవగాహన కలిగించుట కోసం బుధవారం అన్ని శాఖల అధికారులతో గ్రామం లో సమావేశం ఏర్పాటు చేసామని తెలిపారు. మల్టీ డిపార్టుమెంటు టాస్క్ ఫోర్సు బృందాలను ఏర్పాటు చేసామని, మాక్ డ్రిల్ కోసం అవసరమగు సామాగ్రి, వాహనాలను ఎమర్జెన్సీ రెస్పాన్స్ బృందాలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. మాక్ డ్రిల్ కోసం ఆహారం , తాగు నీరు, టాయిలెట్స్ తదితర ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. చోడమ్మ అగ్రహారం నుండి 60 మందిని ఖాళీ చేయించడానికి ఏర్పాటు చేసామని, బాధితులకు ట్రీట్మెంట్ కోసం దగ్గరలో నున్న ఆసుపత్రిని గుర్తించడం జరిగిందని వివరించారు. రెడ్ క్రాస్ సొసైటీ, స్వచ్చంద సంస్థలు, ఆపదమిత్ర వాలంటీర్లను, అంగన్వాడీ కార్యకర్తలు, డ్వాక్రా బృందాలను మాక్ డ్రిల్ లో పాల్గొనేలా చేస్తున్నామని తెలిపారు. ఈ వెబెక్ష్ లో డి.ఆర్.ఓ అనిత , పి సి బి ఈ ఈ సరిత, చీఫ్ ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ నారాయణ, డి ఎం హెచ్ ఓ డా. భాస్కర రావు, పోలీస్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.





## పరిశోధనా పత్రాలు ప్రమాణికంగా ఉండాలి

**- ప్రతీ విద్యార్థి పోటీతత్వంతో ముందుకెళ్లాలి**

**- డా. బి.ఆర్.అంబేద్కర్ విశ్వావిద్యాలయం డీన్ సంతోష్ రంగనాథ్**

శ్రీకాకుళం ం



ప్రసిద్ధ యు.జి.సి.కేర్ జర్నల్స్ ముద్రితానికి, పరిశోధనా పత్రాలు ప్రమాణాలు పాటించాలని డా. బి.ఆర్.అంబేద్కర్ విశ్వావిద్యాలయం మేనేజ్ మెంట్ విభాగం డీన్ సంతోష్ రంగనాథ్ అన్నారు. గాయత్రి కాలేజీ అఫ్ సైన్స్ అండ్ మేనేజ్ మెంట్ కళాశాల మేనేజ్ మెంట్ విభాగం ఏర్పాటు చేసిన ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం లో అయన ముఖ్య అతిధిగా పాల్గొని 'రీసెర్చ్ అండ్ మెథడాలజీ ఇన్ మానజ్ మెంట్ ఎడ్యుకేషన్' అనే అంశం పై మాట్లాడుతు పరిశోధన పత్రాలు రాయటమనేది విద్యారంగంలో అత్యంత అవసరమని, రాబోయే విద్యార్థులకు అవి మార్గదర్శికమన్నారు. ప్రతీ విద్యార్థి పోటీతత్వంతో ముందుకెళ్లాలని అప్పుడే విజయావకాశాలు మెండుగా ఉంటాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. పులఖండం శ్రీనివాసరావు మాట్లాడుతూ అబ్యాసం, వ్యూత్తపత్తి, సాధన వంటివి, పరిశోధనలో అవసరమని అన్నారు. అనంతరం అతిధిని దుస్సాలువాలతో విద్యార్థుల కేరింతల నడుమ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె.వి.వి.సత్యనారాయణ, ఐక్యూఏసి. కోఆర్డినేటర్ డా. మార్థండ కృష్ణ, వంగా మహేష్, బాలాజీ, సీతారాం నాయుడు, మధు, గీత, సునీత, రవి, రమణ మూర్తి, గోపాలారావ్, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.